బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - మెంటాడ: ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆండ్ర ఎస్సై సీతారాం అన్నారు. సోమవారం మెంటాడ నుంచి పిట్టాడ గ్రామాల మధ్య టూ వీలర్ మీద అక్రమంగా తరలిస్తున్న 35 మద్యం సీసాలను పట్టుకున్నారు. ఆండ్ర గ్రామానికి చెందిన వ్యక్తి మెంటాడ నుండి మద్యం తరలిస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు అతన్ని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీతారాం తెలిపారు.

సంకిలి చక్కెర కర్మాగారాన్ని మూసివేసే ప్రసక్తే లేదు

- చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రణాళిక
- జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లాలోని సంకిలి చక్కెర కర్మాగారాన్ని మూసివేసే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. రైతులకు మేలు చేయడంతోపాటు, ఈ కర్మాగారం నడిచేందుకు అనుగుణంగా జిల్లాలో చెరకు సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖాధికారిని ఆదేశించారు. జిల్లాలో చెరకు సాగు పరిస్థితి, రైతుకు మేలు చేసే అంశాలు, సంకిలిలోని ఫ్యాక్టరీ చక్కెర కర్మాగారం మనుగడ తదితర అంశాలపై తమ క్యాంపు కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. చెరకు సాగు, ఫ్యాక్టరీ క్రషింగ్ తదితర అంశాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంకిలి ఏకైక చక్కెర కర్మాగారంలో డిసెంబరులో చెరకు గానుగ ప్రారంభమై, మార్చి వరకు జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం చెరకు సాగును బట్టి సుమారు 2 లక్షలు నుంచి 2.5 లక్షల టన్నుల వరకు క్రషింగ్ జరుగు తుందని, ఈ ఏడాది ఫ్యాక్టరీ మనుగడకు ధోకా లేదని తెలిపారు. అయితే గత ఏడాది సీజన్‌లో సుమారు 4 లక్షల టన్నుల క్రషింగ్ జరిగిందని, ఈ ఏడాది సాగు తగ్గడంతో ఫ్యాక్టరీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఫలితంగా చెరకు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని చెరకు సాగును గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. గత పదేళ్లలో చెరకును సాగుచేసిన రైతులను గుర్తించి, వారిని చైతన్య పరిచి, వచ్చే ఏడాది సీజన్‌కు కనీసం 5 లక్షల టన్నుల చెరకును పండించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. గతంతో పోలిస్తే, చెరకు మద్దతు ధరను ఇటీవల ప్రభుత్వం పెంచిందని తెలిపారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో చెరకు సాగు, క్రషింగ్ తదితర అంశాలను సైతం అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, వ్యవసాయశాఖ జేడీ విటి రామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, బీమసింగి ఫ్యాక్టరీ ఇన్‌ఛార్జ్ ఎండి వివిఎస్ నాయుడు, బొబ్బిలి డిప్యుటీ కేన్ కమిషనర్ ఎం.సత్యనారాయణ, సంకిలి ఈఐడి ప్యారీ యూనిట్ హెడ్ వెంకటసూర్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ సెంటర్ (న్యూ పూర్ణ థియేటర్ జంక్షన్) వద్ద యుగ పురుషుడు, టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహావిష్కరణ జరిగింది. ముందుగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ జెండా ఎగరవేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, స్థానిక ఎమ్మెల్యే అధితి విజయలక్ష్మి, గజపతి రాజు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అనురాధ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇళ్ల స్థలాలివ్వాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నిరసన

విశాలాంధ్ర - కొత్తవలస: ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ముఖ్యంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ కొత్తవలస తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం పెద్దఎత్తున నిరసన చేపట్టారు. 2018లో అప్పటి టీడీపీ హయాంలో కొత్తవలస రెవెన్యూ పరిధిలో 173 సర్వే నంబర్లో ఇళ్ల పట్టాలు అందించిన అధికారులు స్థలాలను మాత్రం నేటికీ అప్పగించలేదన్నారు. అర్హత కలిగిన నిరుపేదలకు తక్షణమే స్థలాలను ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ బి.నీలకంఠరావుకు వినతిపత్రం సమర్పించారు. కూటమి అధికారంలోకి వస్తే పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెలో 3 సెంట్లు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే ఇళ్ల నిర్మాణాలకు రూ.4లక్షల ఆర్థిక సాయం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదని ఎద్దేవా చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

నీటి పన్ను బకాయిలు వసూలు చేయాలి

విశాలాంధ్ర - తెర్లాం: నీటి పన్ను బకాయిలు వసూలు చేయాలని తహశీల్దార్ హేమంత్ కుమార్ అన్నారు. వీఆర్వోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ పంచాయతీలో ఒక్కో వీఆర్వోకి ఎన్ని చెరువులు ఉన్నాయి, ఆ

చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు ఎంతమంది ఉన్నారనే నివేదికపై ఆరా తీశారు. మండలం మొత్తం మీద 20లక్షలకు పైగా శిస్తులు వసూలు చేయవలసి ఉందని, ఇంతవరకు ఆయా గ్రామాల వీఆర్వోలు ఎంత వసూలు చేశారు అడిగి తెలుసుకున్నారు. చెరువు కింద ఉన్న ఆయ కట్టుదారుల రైతుల వివరాలు పొందుపరచాలని అన్నారు.

వైసీపీ ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులుగా మరిచెర్ల

విశాలాంధ్ర - వంగర: విజయనగరం జిల్లా వైసీపీ ఉపాధ్యాయ విభాగం అధ్యక్షుడిగా మరిచెర్ల గంగారావు నియమితులయ్యారు. గతంలో ఉపాధ్యాయ సంఘ నాయకులుగా, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధిగా పరోక్షంగా కాంగ్రెస్, వైసీపీ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తూ నాలుగు దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో ఉన్న మరిచెర్లను పార్టీ గుర్తించింది. గంగారావు సతీమణి మర్రిచెర్ల విజయలక్ష్మి పిఎసిఎస్ అధ్యక్షురాలుగా, మండల పార్టీ విప్‌గా, జేసిఎస్ మండల కన్వీనర్‌గా, జిల్లా మహిళా కార్యదర్శిగా పలు దఫాలు ఎంపీటీసీగా, సర్పంచ్‌గా సేవలందించారు. గంగారావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు పరిహారం ఇప్పించాలి

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నానాజీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట నియోజక`వర్గంలో ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు కింద రైతులు భూములు కోల్పోయి ఇబ్బందుల్లో మునిగిపోయారని, సరైన పరిహారం ఇప్పించాలని కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యదర్శి నానాజీ డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి నానాజీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ౖతులకు సరైన పరిహారం లేకుండా భూములను జప్తు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు పారితోషికం చెల్లించాలని, ప్రత్యామ్నాయ భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు.

నేడు మినీ మహానాడు: ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర - రాజాం: రాజాంలో ఈనెల 20వ తేదీ మంగళవారం నిర్వహించనున్న మినీ మహానాడును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. రాజాంలోని శ్యాంపురం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మినీ మహానాడు జరగనుందన్నారు. "మినీ మహానాడు"లో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిత్యం తపించే ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. గ్రామ స్థాయి నుంచి సమస్యలపై చర్చించి, వాటిపై ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరిస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రజలు మెచ్చేలా అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

బాధితుల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలి

జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాలతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ 35 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూ తగాదాలకు సంబంధించినవి 12, కుటుంబ కలహాలకు సంబంధించినవి 6, మోసాలకు పాల్పడినట్లు 3, ఇతర అంశాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీలలో మహిళలకు, యువతకు ప్రాధాన్యత ఇవ్వండి

వైసీపీ అనుబంధ విభాగాల సమావేశంలో చిన్న శ్రీను

విశాలాంధ్ర - విజయనగరం: వైసీపీకి సంబంధించిన అన్ని అనుభంద విభాగాలలో మహిళలకు, యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జెడ్పీ చైర్మన్, జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిన్న శ్రీను సూచించారు. సోమవారం ధర్మపురిలోని తన నివాసంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులతో ఆయన సమావేశమై మాట్లాడారు. పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసే వారితో కమిటీలను నిర్మించాలన్నారు. అన్ని వర్గాల వారికి కమిటీలలో స్థానం కల్పించాలన్నారు. కమిటీలో మహిళ లకు 10శాతం ప్రాధాన్యత ఉండాల న్నారు. ప్రతీ నియోజకవర్గం సమన్వ యకర్తను సంప్రదించి ప్రతిపాదించిన వారిని మీ అనుబంధ సంఘాలలో సభ్యులుగా నియమించా లన్నారు. కమిటీల ఏర్పాటులో తీసుకోవాల్సిన పలు జాగ్ర త్తలను వివరించారు. ఈ కార్యక్ర మంలో విజయనగరం పార్లమెంటరీ ఇన్‌చార్జి కె.వి.సత్య నారాయణ, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వర్రి నరసింహమూర్తి పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 2 వినతులు

విశాలాంధ్ర - విజయనగరం: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు వినతులు వచ్చాయి. కమిషనర్ పల్లి నల్లనయ్య ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి తగు చొరవ చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అయితే రెండు వినతులు ప్రణాళిక విభాగానికి చెందినవి కావడంతో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబుకు వినతులను అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రజా వినతులను తక్షణమే పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ టి. రాయల్ బాబు పాల్గొన్నారు.

టీడీపీ మండల కమిటీ ఎన్నికలు

టీడీపీ మండల అధ్యక్షుడిగా తాడ్డి సన్యాసినాయుడు

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండల టీడీపీ కమిటీ ఎన్నికలు సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో మండల టీడీపీ అధ్యక్షుడిగా తాడ్డి సన్యాసినాయుడిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బైరిపురం గ్రామానికి చెందిన కెంగువ ధనంజయని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పిన్నింటి సన్యాసినాయుడు, ఆర్గనైజేషన్ కార్యదర్శులుగా సంగారెడ్డి సత్యారావు, చోడవరపు బంగారం నాయుడు, కృష్ణమూర్తి రాజులను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా రెడ్డి పైడన్న, జమ్ము శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరికీ ధ్రువీకరణ పత్రాలను కిమిడి రామ్ మల్లిక్ నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోట్ల మోతిలాల్ నాయుడు, సీనియర్ నాయకులు మండల రమణ మోహన్‌రావు, తాడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం చైర్మన్ పదవి టీడీపీ కైవసం

బాధ్యతలు స్వీకరించిన శరత్‌కుమార్

విశాలాంధ్ర - బొబ్బిలి: స్థానిక పురపాలక సంఘం చైర్మన్ పదవి టీడీపీ కైవసం చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే బేబి నాయన, అటవీ శాఖ రాష్ట్ర కోఆపరేటివ్ అబివృద్ధి చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావులు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మం నాయుడుల ఆశీస్సులతో 8వ వార్డు కౌన్సిల్ సభ్యులు, పట్టణ టీడీపీ అధ్యక్షులుగా ప్రజలకు సేవలు అందిస్తున్న రాంబారికి శరత్ కుమార్ చైర్మన్ పదవికి ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్‌రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల పరిశీలకులు సేతు మాధవన్‌లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్‌రావు ఎన్నిక నిర్వహించారు. రాంబారికి శరత్ కుమార్‌ను ఆరో వార్డు కౌన్సిల్ సభ్యులు, టిడిపి ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు ప్రతిపాదించగా అందుకు మద్దతుగా కె.రామారావు బలపరచగా ఎమ్మెల్యే బేబి నాయన ఓటుతో 16 మంది టిడిపి కౌన్సిల్ సభ్యులు అంగీకారం తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్‌గా శరత్ కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, సిబ్బంది నూతన మున్సిపల్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన రాంబారికి శరత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం శరత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ పదవికి సహకారాలు అందించిన కౌన్సిల్ సభ్యులకు అభినందనలు తెలిపారు. శరత్‌కుమార్ గతంలో వైసీపీ తరపున కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. రెండుసార్లు కౌన్సిల్ సభ్యులుగా, తెలుగు యువత అధ్యక్షుడుగా, టిడిపి తెలుగు యువత కార్యదర్శిగా, గత ఎనిమిది సంవత్సరాలుగా కౌన్సిల్ సభ్యులుగా పట్టణ ప్రజలకు సేవలు అందించారు.

చంద్రబాబు మాటిచ్చారు..సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి

విశాలాంధ్ర - జామి: జిల్లాలోని సహకార రంగంలో అత్యంత కీలకమైన భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ మూత పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కార్మికులకి రావలసిన పిఎఫ్, గ్రాట్యుటీ యాజమాన్యం చెల్లించకపోవడంతో కొంతమంది కార్మికులు ఆందోళనతో చనిపోయారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు, ఉద్యోగస్తులు చేస్తున్న ఆందోళనకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన మతిలేని, పనికిమాలిన చర్యల వలన జిల్లాలోని చెరకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా తమకి ప్రజలు అధికారం ఇస్తే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాట ఇచ్చారని, మంత్రి నారా లోకేష్ కూడా ఇదే మాటని స్పష్టం చేసారని, సీనియర్ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అసెంబ్లీలో చర్చించినా కూడా రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక లేదని ఆరోపించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించాలని అత్యవసరంగా కార్మికుల, ఉద్యోగుల పిఎఫ్, గ్రాట్యుటీ చెల్లించడానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఫ్యాక్టరీ చైర్మన్ జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్, ఫ్యాక్టరీ పరిధిలోని ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు ఉంగరాల శ్రీను, రౌతు కనక రాజు, పిన్నింటి కృష్ణ, మిడతాన దేవుడు, చిన వెంకటరావు, అబ్బాస్, వర్మ, ఎర్నాయుడు, భీశెట్టి అధిబాబు, మధు, సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

మారిక గ్రామాన్ని అదానీకి అప్పగించొద్దు

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర - వేపాడ: మారిక గ్రామాన్ని అదానికి అప్పగించొద్దంటూ అలాగే ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని సోమవారం ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ కె.సన్యాసి నాయుడుకి మారిక గ్రామస్తులు వినతి పత్రం అందించారు. మండలంలోని కరకవలస పంచాయతీ శివారు మారిక గ్రామంలో అదాని పవర్ ప్లాంట్ కోసం భూసేకరణ చేయాలని నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో మారిక గిరిజన కుటుంబాలు ఏకమై మా భూములను మా గ్రామాన్ని ఎటువంటి భూసేకరణ చేయవద్దని, సామాజిక అధ్యయనం కూడా చేయవద్దని వ్యతిరేకిస్తున్నామన్నారు. తాత తండ్రుల నుంచి ప్రకృతి మీద, గిరిజన ఉత్పత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నామని ఎటువంటి ప్రభుత్వ సహాయం అందకపోయినా ప్రకృతి వనరులతోనే సహవాసం చేస్తూ జీవిస్తున్నామన్నారు. గ్రామంలో మా భూముల్లో ఆదానికి చెందిన హైడ్రో పవర్ ప్రాజెక్టు రైవాడ ఓపెన్ లూప్ పంపుడు స్టోరేజ్‌కి (గుజరాత్ కంపెనీకి చెందిన) ప్రైవేట్ కంపెనీకి భూములను ధారాదత్తం చేస్తే ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ, పోరాట కమిటీ నాయకులు జాలరి వీర్రాజు, గెమ్మెల అప్పలనాయుడు, గమ్మెల శ్రీను, కిల్లో అర్జున్, సిందేరి అసు, గెమ్మల బుజ్జిబాబు, పాతబోయిన దేముడు, పాలి దేముడు, శోభన్ బాబు, రమేష్ దేముడు, బింగు తదితరులు పాల్గొన్నారు.

కాలువలపై నిర్మాణాలు చేపట్టొద్దు: పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం: నగరంలోని ప్రధాన కాలువలతోపాటు చిన్న చిన్న కాలువలపై ఎటువంటి నిర్మాణాలను చేపట్టరాదని విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది సోమవారం రింగ్ రోడ్డు, జగన్నాధ స్వామి ఆలయం, జమ్ము ప్రాంతాలలో ప్రధాన కాలువలో ఉన్న చెత్తను ప్రక్షాళన చేశారు. జేసీబీల సహా యంతో యుద్ధప్రాతిపదికన కాలు వలలో పేరుకు పోయిన చెత్తా చెదారాలను తొలగించి వేశారు. దీంతో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా మురికి నీరు ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రధాన కాలువలు, చిన్న చిన్న కాలువలపైన నిర్మాణాలు చేపట్టడంతో కాలువలు పరిశుభ్రపరి చేందుకు అడ్డంకిగా మారుతోందన్నారు. రోజువారి కాలువల్లో చెత్తలు తొలగించడానికి సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. కావున ఏ ఒక్కరూ కాలువలపై నిర్మాణాలను చేపట్టవద్దని సూచించారు.

ఆలయ రహదారి కబ్జా

కాపాడాలని గ్రీవెన్స్‌లో చౌడువాడ ప్రజల వినతి

విశాలాంధ్ర - పూసపాటిరేగ: ఎన్నో ఏళ్లుగా ఆలయానికి గల రహదారిని, ఆలయ స్థలాన్ని ఆక్రమించుకొని ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని న్యాయం చేయాలని మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో మండల అధికారిణికి చౌడువాడ ప్రజలు వినతి అందజేశారు. బాకీ అప్పన్న తండ్రి సూరి, బాకీ గొల్ల తండ్రి అప్పన్న, సాకి బంగారయ్య తండ్రి అమ్మన్న, సాడి సంతోష్ తండ్రి బంగారయ్య మరికొందరు కలిసి అమ్మవారి ఆలయానికి వెళ్లే దారి, స్థలాన్ని ఆక్రమించుకొని ప్రజలు గుడికి వెళ్లేందుకు అడ్డుగా తడకలు కట్టేశారని వెంటనే తమకు న్యాయం చేయాలని ఆ వినతిలో కోరారు.

ట్రైబల్ యూనివర్సిటీలో ఆదివాసీలకు అధిక ప్రాధాన్యమివ్వాలి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: ఆదివాసీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీలో ఆదివాసీలకు అధిక ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కోరారు. ఈ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాసారు. ట్రైబల్ యూనివర్శిటీలో ఆదివాసీలకు కేటాయించిన సీట్ల శాతం ఇతర యూనివర్శిటీల మాదిరిగానే 7.5% మాత్రమే ఉందనన్నారు. ట్రైబల్ యూనివర్శిటీ ప్రధానంగా ఆదివాసీ అధ్యయనాలు, ఆదివాసీ కేంద్రిత అంశాలు, పరిశోధనల కోసం ఏర్పాటు చేయబడిందని, అందువల్ల ఆదివాసీలకు మరింత ఎక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ఆకాంక్షించారు. ఆదివాసీ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొనుటకు యూనివర్సిటీ తోడ్పడుతుందని చైర్మన్ డాక్టర్ డి.వి.జి.శంకరరావు గమనించి ఈ మేరకు ఆదివాసీలకు ప్రాధాన్యమివ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తన లేఖలో కోరారు.

నేడు వల్లంపూడిలో పైడితల్లమ్మ తల్లి పండగ



విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వల్లంపూడి గ్రామ దేవత శ్రీ పైడితల్లమ్మ పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పండగను నెల రోజుల క్రితం చాటింపు వేసి గ్రామదేవతలందరి పండగలను పురస్కరించుకొని పెద్ద పండగ పైడితల్లమ్మ పండగను నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతర సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. భక్తులు విచ్చేసి అమ్మవారి జాతరను జయప్రదం చేయాలని కోరారు.

ఆన్‌లైన్‌లో కనపడని డి పట్టా భూములు

విశాలాంధ్ర - తెర్లాం: ఎస్సిల డి.పట్టా భూములను ఆన్లైన్ చూపించడం లేదని, ఇంతవరకు రైతు భరోసా కూడా వచ్చిందని తక్షణమే సమస్య పరిష్కరించాలని డి.గదబవలస సర్పంచ్ జవాన రమేష్ అన్నారు. ఈ మేరకు తహశీల్దార్‌కు వినతి అందించారు. ఇప్పుడు ఆన్లైన్‌లో లేక ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని, పట్టాలు ఇచ్చిన భూములు రికార్డ్‌లో ఉన్నట్లు అయితే పరిశీలించి నివేదిక ఇస్తారని అన్నారు.

అర్జీదారులు దళారులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే నిరక్షరాస్యులకు అర్జీలను రాయడంలో సహకరించ డానికి కలెక్టరేట్ నుండి ఇద్దరు సిబ్బందిని వచ్చే సోమవారం నుండి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. నిరక్షరాస్యులైన వారు తమ ఆర్జీలను రాయడానికి దళారీలను ఆశ్రయిస్తున్నారని, వారు అర్జీదారులను మభ్య పెట్టి వారి నుండి డబ్బును తీసుకొని ప్రతి వారం కలెక్టరేట్ చుట్టూ తిరిగేలా చేస్తున్నారని తెలిపారు. ఇకపై అర్జీదారులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, జెరాక్స్ కేంద్రాల్లో రాయించ వద్దని, కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. అర్జీలు రాయడానికి డబ్బులు ఇచ్చిన వారి పై, తీసుకున్న వారి పై కూడా దృష్టి పెట్టాలని, చర్యలు తీసుకోవాలని పోలిసు అధికారులకు సూచించారు.

పిజిఆర్ఎస్‌కు 154 వినతులు
జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

అర్జీదారులు క్రింది స్థాయిలోనే తమ అర్జీలను ఇవ్వాలి:
అర్జీదారులు తమ సమస్యలను ముందుగా గ్రామ స్థాయిలో, లేదా మండల స్థాయిలో, లేదా డివిజన్ స్థాయిలో పరిష్కారం కానియెడల మాత్రమే జిల్లా స్థాయికి రావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఇచ్చిన అర్జీని గ్రామ స్థాయి లేదా మండల స్థాయి వారికే పంపించడం జరుగుతుందన్నారు. కావునా సమయం వృధా కాకుండా అర్జీదారు గ్రామం లేదా మండలం లేదా డివిజన్ స్థాయిలో సంప్రదించి పరిష్కారం కానపుడు మాత్రమే జిల్లా స్థాయిలో సమర్పించాలని స్పష్టం చేశారు. అనవసరంగా వారి డబ్బులు, సమయాన్ని వృధా చేసుకొని జిల్లా స్థాయి వరకు రానవసరం లేదని తెలిపారు.

సోమవారం పిజిఆర్ఎస్‌కు 154 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, ఇంచార్జ్ డి.ఆర్.ఓ మురళి, డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వరరావు, నూక రాజు, ప్రమీల గాంధీ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 188 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 116 వినతులు అందాయి. పంచాయతిశాఖకు 07, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 8 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 04, జిఎస్‌డబ్ల్యుకు 03, విద్యా శాఖకు 1, హౌసింగ్ కు 2 అందగా, వైద్య శాఖకు 09, విద్యుత్ శాఖకు 4 చొప్పున అందాయి.

అయ్యప్ప ఆలయ ద్వితీయ వార్షికోత్సవంలో డా.రాజేష్

విశాలాంధ్ర - రాజాం: రాజాం మండలంలోని కొండంపేట గ్రామంలోగల శ్రీ ధర్మశాస్త్ర హరిహర సుత అయ్యప్ప స్వామి వారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో వైసీపీ నియోజకవర్గం ఇన్ఛార్జ్ డా. తలే రాజేష్, టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు పాల్గొన్నారు. వారికి ధర్మకర్తలు ముద్దాన సత్యారావు, శాంతికుమారి దంపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంపల లక్ష్మణరావు, సలాది సతీష్ కుమార్, సలాది బాల, దాకారపు శివ, ఆశపు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం

విశాలాంధ్ర - పూసపాటిరేగ: మండలంలో పెద్ద బత్తి వలస గ్రామ రెవెన్యూలో 28.15 సెంట్లు భూమిలో ఉన్న మామిడి పండ్లు, జీడి తోటల ఫలసాయం బహిరంగ వేలాన్ని మంగళవారం నిర్వహించనున్నట్టు తహశీల్దార్ టి.గోవిందరావు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు.

జూన్ 5న ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మూడవ రాష్ట్ర కౌన్సిల్ మహాసభ

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఎస్) మూడవ రాష్ట్ర కౌన్సిల్ మహాసభ జూన్ 5, 2025న అమరావతి విజయవాడలో నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఎస్.కోట ఎమ్మార్వో అరుణ కుమారి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఎస్.కోట తాలూకా అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు కార్యక్రమానికి తరలివచ్చి, జూన్ 5న జరగబోయే కౌన్సిల్ మహాసభను జయప్రదం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర, గౌతమి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కరాటే ఛాంపియన్‌షిప్‌లో రాజాం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - రాజాం: విజయనగరం రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 18వ జిల్లా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో రాజాంకు చెందిన శివకరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కరాటే అసోసియేషన్ విజయనగరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాజాం శివ సైన్యం కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని వివిధ పతకాలు పొంది స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌కి ఎన్నికయ్యారు. అందులో భాగంగా వి.రిషిక కుమితి విభాగంలో మొదటి స్థానం, వి.మోహిత్ కాటా విభాగంలో రెండవ స్థానం, కె.హేమకేష్ కాటా విభాగంలో మూడో స్థానం సాధించారు. ఈ పథకాలను విజయనగరం డిస్ట్రిక్ట్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ చేతులమీదుగా అందుకోవడం జరిగింది. విజేతలకు శివ సైన్యం కరాటే అకాడమీ మాస్టర్ ఆర్.శివ అభినందనలు తెలిపారు.

మెగా సమ్మర్ సెలబ్రేషన్ ప్రకటించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర - విజయనగరం: ఈ సీజన్ కోసం తమ 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుందని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ సౌత్ రీజియన్ చీఫ్ రిప్రజెంటేటివ్ వైస్‌లైన్ సిగామణి చెప్పారు. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీంతో సాధ్యమవు తుందన్నారు. మెగా సమ్మర్ సెలబ్రేషన్‌లో భాగంగా తమ "కస్టమర్-ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం అన్నారు. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్‌ను సౌలభ్యం, సంరక్షణ, సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటం లక్ష్యం అన్నారు. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'తో టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని, ఈ వేడుకలో భాగంగా తాము ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తున్నా మన్నారు. తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా మనశ్శాంతితో ఈ వేసవిలో డ్రైవ్ చేయవచ్చు అని చెప్పారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తిని కొనసాగిద్దాం
సీపీఎం నేత చల్లా జగన్

విశాలాంధ్ర - వేపాడ: దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తిని కొనసాగిద్దామని అందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఎం నేత చల్లా జగన్ పిలుపునిచ్చారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా వేపాడ ప్రెస్ క్లబ్‌లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య జీవితం త్యాగాలు మయం అన్నారు. ఆయన వ్యక్తిత్వం, అంకిత భావం

మనకు ఆదర్శమన్నారు. పార్లమెంట్లో ఆయనకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. నెహ్రూ లాంటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకున్న పరిస్థితి ఉందన్నారు. నేడు ఉన్న పరిస్థితుల్లో ఆయన సేవలు మనకు గుర్తు చేసుకోవడం అవసరమన్నారు. ఈ సమాజంలో పెట్టుబడిదారి విధానం సరికాదని సమసమాజ స్థాపన ధ్యేయమని కృషి చేసిన వ్యక్తి అన్నారు. నేడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులని చెప్పారంటే అది కమ్యూనిస్టులకు ఉన్న చరిత్రన్నారు. ఆయన ఏదైతే లక్ష్యంతో పని చేశారో దానిని ముందుకు తీసుకొని వెళ్ళడం మన కర్తవ్యమన్నారు. ఏదైతే సుందరయ్య లక్ష్యంతో మెరుగైన సమాజం కోసం, సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారో దానికి అనుగుణంగా మనం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

విజయనగరంలో మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం: దేశంలోని ప్రముఖ కంటి వైద్య సంస్థలలో ఒకటైన మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ అత్యాధునిక సదుపాయాలతో కూడిన కంటి ఆసుపత్రిని విజయనగరంలో ఏర్పాటు చేసింది. ఆదివారం జరిగిన కార్యక్రమానికి అతిథిగా హాజరైన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ వాసులకు కంటి వైద్యానికి సంబంధించి మేలైన వైద్య సేవలు అందించేందుకు ఈ సెంటర్ తోడ్పడుతుందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న మ్యాక్స్ విజన్ విజయనగరంలో ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ ప్రమోటర్ చైర్మన్ డాక్టర్ జీ ఎస్ కే వేలు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి మూలకూ అధునాతనమైన కంటి సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలనే మాక్సివిజన్ లక్ష్యంలో భాగంగా విజయనగరంలో కంటి ఆసుపత్రి ప్రారంభించటం ఒక ముఖ్యమైన మైలురాయన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్లో మా 8వ కంటి ఆసుపత్రి, టైర్ 2, టైర్ 3 నగరాల్లో కంటి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను నిర్మించాలనే మా నిరంతర నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు. మాక్సివిజన్లో, మేము సంఖ్యాపరంగా మాత్రమే విస్తరించడం లేదు, ప్రపంచ స్థాయి ఫలితాలను అందించడానికి మరియు విజయనగరం వంటి పట్టణాల్లోని రోగులు మెట్రో పట్టణాలలో మాదిరిగానే నాణ్యమైన కంటి సంరక్షణను పొందేలా చూసుకోవడానికి, రోగనిర్ధారణ మరియు శస్త్రచికిత్స ఆవిష్కరణలలో భారీగా పెట్టుబడి పెడుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాక్సివిజన్ కో చైర్మన్, చీఫ్ మెంటార్ డాక్టర్ కె.వి.రెడ్డి, గ్రూప్ సీ ఎఫ్ ఓ బద్రీనారాయణ శ్రీకాంత్, చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ బాబు చిలుకూరి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.వి. రామలింగారెడ్డి, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

కో-ఆప్టెడ్ సభ్యుడిగా షేక్ చిన్నారావు ఏకగ్రీవం

విశాలాంధ్ర - కొత్తవలస: కొత్తవలస మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవల తాత్కాలికంగా ఖాళీ అయిన కో-ఆప్టెడ్ సభ్యుని స్థానాన్ని భర్తీ చేసేందుకు గానూ ఎంపీడీవో సంజీవి రమణయ్య, ప్రొసీడింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ సమక్షంలో సోమవారం ఎన్నిక నిర్వహించారు. కొత్తవలస గ్రామవాసి మైనారిటీ వర్గానికి చెందిన షేక్ చిన్నారావును సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ఎంపీపీ-2 కర్రి శ్రీను ప్రదిపాదించి ఎంపీటీసీ లెంక వరహాలరావు బలపరచిన అభ్యర్థి షేక్ చిన్నారావును మెజార్టీ సభ్యులు ఆమోదం తెలియజేయడంతో ఎన్నిక సజావుగా సాగింది. షేక్ చిన్నారావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవమైంది. షేక్ చిన్నారావుకు ఎన్నికల అధికారి కిరణ్ కుమార్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, వైస్ ఎంపీపీ-2 కర్రి శ్రీను, వివిధ గ్రామాల ఎంపీటీసీలు లెంక వరహాలు, వెలగల వెంకటరమణ, కిలపర్తి పరదేశినాయుడు, పిల్ల లక్ష్మి, ఉగ్గిన గురూజి, బొదల సంతోషి మాధురి, కొల్లి కృష్ణమూర్తి, మూనూరు శివప్రసాద్, పెదిరెడ్ల లక్ష్మి, ఒబ్బిన వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కో-ఆప్టెడ్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ చిన్నారావును పలువురు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, సర్పంచులు మచ్చ ఎర్రయ్యరామస్వామి, విరోతి కొండలరావు, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వీధి విక్రయదారుల సర్వే శత శాతం చేయాలి

నగరపాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం: అందరి సమన్వయంతో వీధి విక్రయదారుల గుర్తింపు సర్వే ప్రక్రియ శతశాతం పూర్తి చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సచివాలయ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకు వీధి విక్రయదారుల గుర్తింపు ప్రక్రియ ఏ విధంగా సాగుతోందన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అయితే కొన్ని సాంకేతిక సమస్యల వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని కార్యదర్శులు సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ విషయమై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించిందని కావున ఇక నుండి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీధి విక్రయదారుల సర్వేను చేపట్టాలని నిర్దేశించిం దన్నారు. దాని

ప్రకారం ఇప్పటికే కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిటీ మిషన్ మేనేజర్, సచివాలయ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేసామన్నారు. దీంతో నగర వ్యాప్తంగా వీధివిక్రయదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. త్వరలోనే ప్రక్రియను శతశాతం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

జూన్ 21న యోగా దినోత్సవం

ఈ నెల 21న ప్రారంభ వేడుక
జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జూన్ 21న నిర్వహించనున్న యోగా డే కార్యక్రమాన్ని జిల్లాలో భారీ ఎత్తున నిర్వహించేందుకు తగిన ప్రణాళికను రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. యోగా డే, ఇతర అంశాలపై సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ అధికారులతో మాట్లాడుతూ, విశాఖలో రికార్డు స్థాయిలో జరిగే యోగా డే వేడుకల్లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారని తెలిపారు. ఈ యోగా డే వేడుకలను జిల్లాలో విజయవంతం చేసేందుకు ఇప్పటినుంచే పకడ్బందీగా ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా ఈ నెల 21న ప్రారంభ కార్యక్రమాన్ని రాజీవ్ క్రీడా మైదానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆరోజు ఉదయం భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, దీనికి జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఆరోజు నుంచి ప్రభుత్వం సూచించిన విధంగా నెల రోజులపాటు వివిధ రోజువారీ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. జూన్ 21న యోగా డే కార్యక్రమాన్ని జిల్లా అంతటా వేలాదిమందితో నిర్వహిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికోసం జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను వేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున విద్యార్థులను, రైతులను, యువతను, మహిళలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. దీనికోసం ముందుగానే ఆయా వర్గాలను గుర్తించి, ఈ కార్యక్రమంలో పాల్గొనేవిధంగా వారి పేర్లను నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతీఒక్కరికీ సర్టిఫికేట్‌ను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి చిట్టిరాజు, డిఎస్‌డిఓ ఎస్.వెంకటేశ్వర్రావు, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వరప్రసాద్, యోగా, నేచురోపతి వైద్యులు డాక్టర్ స్వప్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో దేశి వరి సాగు

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ విజయనగరం జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం వారి ఆధ్వర్యంలో దేశి వరి సాగు ప్రోత్సాహం, విస్తరణకు సంబంధించి సోమవారం విజయనగరం పట్టణంలో రైతు శిక్షణ కేంద్రంలో డీపీఎం ఆనంద్ ఆధ్వర్యంలో దేశీ వరి పండించే రైతులందరికీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ నకు రీజినల్ అధికారి ప్రకాష్, హేమ సుందర్, హాజరు కావడం జరిగింది.ఈ సమావేశంలో దేశి వరి ఎక్కువగా పండిస్తున్నటువంటి చీపురుపల్లికి చెందినటువంటి మీసాల సునీల్, తన యొక్క పొలంలో పండితునటువంటి దేశి వరి విత్తనాలను తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా డీపీఎం ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో దేశి వరి విస్తరణ ఎక్కువగా జరగాలని రైతులందరితో సాగు

చేయడం ద్వారా తర్వాత ప్రోడక్ట్ కొనుగోలు మార్కెటింగ్ సౌలభ్యం కూడా సునీల్ ద్వారా కల్పించడం జరుగుతుందని డిపిఎం ఆనంద్, ప్రకాష్ సార్ రైతులందరి తో మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వామి నాయుడు, డీపీఎం యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు సిపిఎం పార్టీ 30, 7 వార్డు శాఖల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పట్టణ సిపిఎం పార్టీ కన్వీనర్ పి.శంకరరావు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జమీందారు కుటుంబంలో జన్మించినా జీవితాంతం శ్రామిక వర్గం కోసం, సమసమాజ స్థాపన కోసం తపించే వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. రాజకీయ వ్యవస్థ కుల, మత విద్వేషాలతో నడుస్తున్నాయని అన్నారు. అవినీతి, మత ఉన్మాదం, సంపద కొల్లగొట్టడం, కార్పొరేట్లకు దోచిపెట్టడం శ్రమజీవుల రక్తమాంసాలు పీల్చి పిప్పిచేస్తూ అత్యంత భయంకరంగా పాలకులు పరిపాలన చేస్తున్నారన్నారు. రాజకీయాన్ని వ్యాపారంగా మార్చారని, మన రాజకీయ వ్యవస్థకు అవినీతి, మత ఉన్మాదం, కులతత్వం లాంటివి చెదలాగా పట్టి పీడిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు శాఖ కార్యదర్శి జి.గౌరేష్, 7వ వార్డు శాఖ కార్యదర్శి రమణమ్మ, మంగళగిరి ప్రసాదు, కృష్ణవేణి సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ శరత్ బాబుకు బుడా చైర్మన్ తెంటు అభినందనలు

విశాలాంధ్ర - బొబ్బిలి : మున్సిపాలిటీలో నూతన చైర్మన్‌గా ఎన్నికైన రాంబార్కి శరత్ బాబు ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన శరత్‌బాబుకు అభినందనలు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన ఎస్సీ (మాదిగ) కులస్తులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించడం జరిగిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు మునూరు జయరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బోద్దాం గ్రామంలో సుమారు 10 కుటుంబాలకు పైగా ఎస్సీ మాదిగ కులస్తులం నివసిస్తున్నామని, అందరం పేదవాళ్లం

కాబట్టి సొంత ఇల్లులు లేక ఎక్కడెక్కడో అద్దె ఇళ్లల్లో నిశిస్తున్నామని, మా గ్రామంలో సర్వేనెంబర్ 105/2 మెట్ట పోరంబోకు స్థలం కలదని ఆ స్థలంలో మాకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తే పూరి గుడిసెలనైనా వేసుకొని నివసిస్తామని ఆ వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట కమిటీ గ్రామ కార్యదర్శి పెంకి తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.

21 నుంచి ఐఏఎస్ అధికారుల పర్యటన

విశాలాంధ్ర - వంగర: ఈ నెల 21 నుండి 23 వరకు స్వర్ణ సంకల్పంలో భాగంగా ఐఏఎస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తారని ఎంపీడీఓ రఘునాదాచారి తెలిపారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన పంచాయతీ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పంచాయతీ కార్యదర్శలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రతీ గ్రామంలో పరిశరాలు పరిశు భ్రంగా ఉండేవిధంగా ప్రతీ

పంచాయతీ సెక్రటరీలు చూడవలసిన బాధ్యత ఉంద న్నారు. పరిసరాలు శు భ్రంగా లేని నాడు అదేవిధంగా గ్రామాలకు అతి సమీప గ్రామాల్లో ఉన్న రోడ్లు మీద రోతలు వంటివి లేకుండా చూడాలని, వీటికి గ్రామాల్లో దండోరా వేయించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.